క్లుప్తంగా

11న విజయసాయి రెడ్డి, బుర్రా రాక

వలేటివారిపాలెం: మండల కేంద్రమైన వలేటివారిపాలెం వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభోత్సవానికి వైఎస్సార్ సీపీ పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి బుర్రా మధుసుదన్ యాదవ్ ఈ నెల 11న హాజరు అవుతారు. అదే రోజు వలేటివారిపాలెంలోని గాంధీనగర్ నుంచి ఊరేగింపుగా బయల్దేరి వలేటివారిపాలెం అగ్రహారం రోడ్డులో ఉన్న కార్యాలయం ప్రారంభిస్తారు. వలేటివారిపాలెం గ్రామానికి చెందిన కొన్ని కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల సమక్షంలో చేరుతారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఇరువురు నాయకులు ఉపన్యాసం ఇస్తారు. కార్యకర్తలు, నాయకులు హాజరయ్యి జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పరిటాల వీరస్వామి ఒక ప్రటనలో తెలిపారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

సింగరాయకొండ(మర్రిపూడి): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు. సింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు, పాకల, ఊళ్లపాలెం గ్రామాలలో బీఎస్ఎఫ్ జవాన్లతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి 6.30 గంటల వరకు వెంకటేశ్వరకాలనీ వద్ద సుమారు 120 వాహనాలు తనిఖీ చేయగా ఎటువంటి నగదు, మద్యం లభించలేదని ఎస్సై శ్రీరామ్ చెప్పారు.

అక్రమ మద్యం పట్టివేత



స్వాధీనం చేసుకున్న మద్యంతో ఎస్సై వెంకటేశ్వరరావు

జరుగుమల్లి: అక్రమంగా ఆటోలో తరలిస్తున్న మద్యాన్ని మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. మండల పరిధిలోని కె.బిట్రగుంట ఆంజనేయస్వామి విగ్రహం వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు ఓ ఆటోలో 100 క్వార్టర్ బాటిళ్ల మద్యాన్ని గుర్తించారు. తెలంగాణకు చెందిన బ్లూ విస్కీ క్వార్టర్ బాటిళ్లు 54, హనీబీ బ్రాందీ క్వార్టర్ బాటిళ్లు 16, అరిస్టోకాట్ ప్రీమియం విస్కీ క్వార్టర్ బాటిళ్లు 10, స్టెర్లింగ్ రిజర్వ్ క్వార్టర్ బాటిళ్లు 15, విస్కీ బాటిళ్లు 5 మొత్తం 100 బాటిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

సీతారాముల కల్యాణ కరపత్రాల ఆవిష్కరణ

ఒంగోలు మెట్రో: స్థానిక సీతారాంపురం మామిడి పాలెం కొండ మీద ఉన్న శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో ఈనెల 13 తేదీ శనివారం నుంచి 17 తేదీ బుధవారం వరకు శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈమేరకు శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఎనిమిది గంటలకు బాలినేని ప్రణీత్ రెడ్డి కావ్య చేతుల మీదగా కరపత్రం ఆవిష్కరణ చేశారు. సేవా సమితి అధ్యక్షుడు మొగిలి ఆనందరావు కార్యనిర్వహక అధ్యక్షుడు ముసునూరి కోటేశ్వరరావు ఉపాధ్యక్షులు సంత వేలూరు కోటేశ్వరావు నట్టం పురంధర దాసు ప్రధాన కార్యదర్శి మద్దులూరి శ్రీనివాసులు సహాయ కార్యదర్శి రామాంజనేయులు ఆలయ పూజారి రాంబాబు స్థానిక భక్తులు పాల్గొన్నారు.


ఉగాది ఉషస్సు

- భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు
- క్రోధి నామ సంవత్సరానికి ఘన స్వాగతం
- దేవాలయాల్లో పంచాంగ శ్రవణం
- షడ్రుచులతో ఉగాది పచ్చడి


అభయాంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు


ప్రత్యేక అలంకరణలో వల్లూరమ్మ తల్లి


సింగరాయకొండలో చెట్టు మహాలక్ష్మమ్మ అమ్మవారికి మామిడి కాయలతో అలంకారం


కె.బిట్రగుంటలో ప్రత్యేక అలంకరణలో దత్త సాయి

కనిగిరి రూరల్: షడ్రుచుల సమ్మేళనం ఉగాది వేడుకలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయిబాబ దేవస్థానంలో, కోదండరామస్వామి దేవస్థానంలో, కొత్తూరులోని ఆంజనేయ స్వామి గుడిలో, శంఖవరంలోని అభయాంజనేయ స్వామి దేవాలయాల్లో పంచాంగ శ్రవణం, శిష్ట పూజలు చేశారు. పట్టణంలోని పలు ఆలయాల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు చేశారు. అభయాంజనేయ స్వామి గుడిలో జరిగిన అన్నదానాన్ని చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు పెన్నా ఏడుకొండలు, పులి శ్రీనివాసులరెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన విశిష్ట పూజల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జి.బొర్రారెడ్డి, కసిరెడ్డి రామసుబ్బారెడ్డి, ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీను, కంటు గువరయ్య, సింగారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వట్టెం శ్రీను, పాతకొట్టు రమణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, చెరుకూరి చిన కాశయ్య, కొలికి ఏడుకొండలు డబ్బుకొట్టు రవి తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: క్రోధినామ సంవత్సర ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంటా మామిడి ఆకుల తోరణాలతో కళకళలాడాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

పామూరు: శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా స్థానిక వేణుగోపాలస్వామి దేవస్థానంలో అర్చకులు నారాయణం సత్యబాబు, దేవస్థాన చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంచాంగశ్రవణం ఆసక్తికరంగా సాగింది. ఈసందర్భంగా అర్చకులు కురిమేటి సుబ్రమణ్యం రాశిఫలాలు, శుభముహుర్తాలు, ఉగాది విశిష్టతను వివరించారు. అనంతరం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నూతన పంచాంగాలను పంపిణీచేశారు. ఈఓ శ్రీనివాస్, పశుపులేటి రఘురాం, గుత్తిరాజా, పుట్లూరి యోగీశ్వరరెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

సీఎస్పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో శ్రీ క్రోధినామ సంవత్సరం ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. అర్చకులు మంకాల సత్యనారాయణ, శివప్రసాద్, కురిమేటి సుబ్రమణ్యంలు పంచాంగ శ్రవణంలో భాగంగా రాశిఫలాలు వివరించారు. ముందుగా నారాయణస్వామి వారి మూల విగ్రహమూర్తి వద్ద పంచాంగాలను ఉంచి పూజలు నిర్వహించారు. ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, ఆలయ చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, వెంకట్రావు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా ఉగాది సంబరాలు

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలంలోని ఆలయాల్లో మంగళవారం క్రోధి నామ సంవత్సరం ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని చెట్టుమహాలక్ష్మమ్మ దేవస్థానం, కోదండరామ స్వామి దేవస్థానం, పాతసింగరాయకొండలోని వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో అర్చకులు, పండితులు పంచాంగ శ్రవణం చేశారు. చెట్టు మహాలక్ష్మమ్మ దేవస్థానంలో అమ్మవారిని మామిడి కాయలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. గ్రామోత్సవం నిర్వహించి ఇంటింటికీ పసుపు, కుంకుమ పంచిపెట్టారు. వరాహ లక్ష్మీనరసింహ ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

దత్త సాయి, పోలేరమ్మ ఆలయాల్లో పూజలు

జరుగుమల్లి: మండల పరిధిలోని కె.బిట్రగుంట గ్రామంలో ఉగాది పర్వదినం సందర్భంగా దత్త సాయి మందిరంలో బాబాను ఆలయ అర్చకులు బరువూరి మురళీకృష్ణశర్మ ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం పంచామృతాభిషేకం అనంతరం తమలపాకులతో అలంకరించి పూజలు నిర్వహించారు. సామూహిక మణిద్వీప వర్ణన పారాయణం, భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ప్రాంగణంలో మురళీకృష్ణ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. కామేపల్లిలోని పోలేరమ్మ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ పంచాగ శ్రవణం చేశారు. భక్తులకు ఉగాది పచ్చడి, పంచాగం, ప్రసాదం పంపిణీ చేశారు.

ఘనంగా ఉగాది వేడుకలు

టంగుటూరు: క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మండల పరిధిలోని ప్రతి గ్రామంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ రమేష్, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అర్చకులు నాగేశ్వరరావు పంచాగ శ్రవణం చేశారు. పొందూరు, జమ్ములపాలెంలోని సీతా రామచంద్రస్వామి ఆలయంలో పంచాగ శ్రవణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.


పామూరులో పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకులు


నారాయణస్వామి ఆలయంలో ఆలయ పంచాంగాలను ఆవిష్కరిస్తున్న ఈఓ, చైర్మన్


వల్లూరమ్మ ఆలయంలో పంచాంగ శ్రవణంలో అర్చకులు

పేద పిల్లలకు నూతన వస్త్రాల పంపిణీ


పేద పిల్లలకు బట్టలు పంపిణీ చేసిన వాసవీక్లబ్ సభ్యులు

కందుకూరు: పట్టణంలోని వాసవీ క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివారు ప్రాంతాల్లో నివశించే పేద పిల్లలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చెక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అంటే సేవ, త్యాగం, శౌర్యం, దానగుణానికి ప్రతీకలన్నారు. ఉగాది సందర్భంగా పేద పిల్లలు కూడా నూతన వస్త్రాలు ధరించాలనే ఆకాంక్షతో బట్టలు పంపిణీ చేశామన్నారు. వాసవీమాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. రవ్వా శ్రీనివాసులు, ఇన్నమూరి శ్రీనివాసులు, చీదెళ్ల క్రిష్ణ, కోట వెంకటేశ్వర్లు, నల్లమల్లి శ్రీనివాసులు, చీదెళ్ల మణికంఠ పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేద్దాం

- టీడీపీ దుష్ప్రచారాలు నమ్మొద్దు
- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్



మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: 'మనమంతా జగనన్న సైనికులం. క్షేత్ర స్థాయిలో సమష్టిగా పనిచేద్దాం.. కనిగిరి కొండపై మళ్లీ వైఎస్సార్ సీపీ జెండాను ఎగురేద్దాం అని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం రాత్రి మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా క్షేత్ర స్థాయిలో వార్డు, గ్రామ, బూత్ స్థాయిలో ప్రణాళికా బద్ధమైన కార్యాచరణ చేపట్టాలని సూచించారు.టీడీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని క్షేత్ర స్థాయిలో పార్టీ శ్రేణులు సమిష్టిగా తిప్పి కొట్టాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే ప్రతి పేద వాడికి న్యాయంగా జరుగుతుందన్నారు. పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ నేత ఉగ్ర నరసింహారెడ్డి స్థాయిని మరిచి మాట్లాడుతున్నాడని ఇది సరైంది కాదన్నారు. ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, దేవకి వెంకటేశ్వర్లు, ఎస్కే జిలాని, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, చింతం శ్రీను, ఖాజా, డాక్టర్ రసూల్, తమ్మినేని సుజాత తదితరులు పాల్గొన్నారు.

చెమిడిదిపాడులో ఇంటింటి ప్రచారం


చెమిడిదిపాడులో ప్రచారం నిర్వహిస్తున్న లక్ష్మీనారాయణ, నాయకులు

గుడ్లూరు: మండలంలోని చెమిడిదిపాడులో కందుకూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ కుమారుడు లక్ష్మీనారాయణ వైఎస్సార్ సీపీ నాయకులతో మంగళవారం రాత్రి తండ్రిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఇంట్లో వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో పేదల జీవితాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారన్నారు. వలంటీర్ల వ్యవస్థతో సంక్షేమ పథకాలన్ని ఇంటింటి వద్దకే చేరుతున్నాయన్నారు. అలాంటి వలంటీర్ వ్యవస్థను చంద్రబాబు కుట్రపూరితంగా వ్యవహరించి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించి వారు చేసే సేవలకు దూరం చేయించడం దుర్మార్గమ్మన్నారు. సంక్షేమ పథకాల ద్వారా పేదల మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించిన వ్యక్తి సీఎం జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. సమష్టిగా కృషి చేసి ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూధన్ యాదవ్‌కు, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాని కోరారు. ఎంపీపీ పులి రమేష్, మండల కన్వీనర్ కృష్ణయాదవ్, సర్పంచ్ హైమావతి మల్లికార్జున, మాజీ సర్పంచ్‌లు రాఘవ, జాలంరాజు, పాజర్ల సర్పంచ్ పాటి వెంకటేశ్వర్లు, బిళ్లా రమణయ్య, గోసు మల్లేశ్వరరావు, రమేష్, శ్రీనివాసులరెడ్డి, రవీంద్ర, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బుర్రాకు లారీ ముఠా వర్కర్స్ మద్దతు



బుర్రాకు మద్దతు తెలుపుతున్న కార్మికులు


బుర్రాను కలిసిన మర్రిచెట్టు సంఘం వాసులు

కందుకూరు: ఉలవపాడు లారీ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం స్థానిక కార్యాలయంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కలిసి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి తమలాంటి కార్మికులు, పేదలను ఆదుకున్నారని, జగనన్న ఆదేశాల మేరకు కందుకూరు నుంచి పోటీ చేస్తున్నా బుర్రాకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. బుర్రా మాట్లాడుతూ మోటార్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల కోసం జగన్మోహన్ రెడ్డి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని గుర్తు చేశారు. పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఆయన లక్ష్యమని చెప్పారు. తాను కందుకూరుకు పాలకుడిగా కాకుండా సేవకుడిలా పనిచేస్తానని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు చిడితోటి రామారావు, బండారు సుబ్బారావు, గుంటక సూర్యనారాయణ వైఎస్సార్ సీపీలో చేరారు. ఉలవపాడు మండల జేసీఎస్ కోఆర్డినేటర్ వెలిచర్ల ధనకోటి, ఎర్రజొన్న మాధవరావు, చింతల రమేష్, ఎద్దు కొండయ్య, జంగాల రోశయ్య, దార్ల మాల్యాద్రి, వెలిచర్ల వెంకయ్య, ఎర్రజొన్న మాలకొండయ్య, కసుకుర్తి కిశోర్, గేరా ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

మేము టీడీపీలో చేరలేదు : మర్రిచెట్టు సంఘం వాసులు

కందుకూరు: ఆస్పత్రికి పనిమీద వచ్చిన తమను బలవంతంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి తీసుకెళ్లి కండువాలు వేసి పార్టీలో చేరినట్లు ప్రకటించారని.. తాము వైఎస్సార్ సీపీలోనే కొనసాగుతామంటూ కరేడు పంచాయతీ మర్రిచెట్టు సంఘం వాసులు అన్నారు. సోమవారం మర్రిచెట్టు సంఘానికి చెందిన పలువురు టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు కండువాలు వేశారు. అయితే మంగళవారం వారంతా స్థానిక కార్యాలయంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కలిసి తాము వైఎస్సార్ సీపీలోనే ఉన్నామని, టీడీపీలో చేరలేదని స్పష్టం చేశారు. బుర్రా మాట్లాడుతూ పార్టీలో ఏ ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాయమాటలు, ప్రలోభాలకు లొంగవద్దని సూచించారు. బుర్రాను కలిసిన వారిలో ఆంజనేయులు, కత్తి నారాయణ, చలంచర్ల సురేష్, పోట్లూరి తిరుమల, చేవూరు కృష్ణ, కత్తి సాంబయ్య, పోట్లూరి వెంకటేశ్వర్లు, అద్దూరి శ్రీను ఉన్నారు. స్థానిక నాయకులు చేవూరు కృష్ణ, చౌటూరి వెంకట్రావ్, సాల్మన్, చేవూరి కోటేశ్వరమ్మ, ప్రసాద్ తదితరులున్నారు.

ప్రజలు సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలి


ఉగాది పంచాంగ శ్రవణంలో పాల్గొన్న బుర్రా, తదితరులు


బుర్రాను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

- వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఉగాది పంచాంగ శ్రవణం
- ప్రత్యేక పూజలు చేసిన బుర్రా

కందుకూరు: పామూరు రోడ్డులో గల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలుగు సంవత్సరాది క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు గాడేపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, పార్టీ నాయకులు హాజరయ్యారు. నూతన తెలుగు సంవత్సరంలో నియోజకవర్గం సుభిక్షంగా ఉంటుందని, ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారంటూ పంచాంగ శ్రవణంలో పేర్కొన్నారు. అలాగే వచ్చే ఎన్నికల్లో బుర్రాకి అంతా మంచే జరగాలంటూ ఆశ్వీర్వదించారు. ఈ సందర్భంగా బుర్రా మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసేందుకు పని చేస్తానని, ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానంటూ స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా ఉన్న కాలంలో కలియు దైవం వెంకటేశ్వరస్వామి పూజా కైంకర్యాల్లో నిత్యం పాల్గొనేవాడినని, స్వామివారి ఏకాంత సేవల్లో పాల్గొనే అదృష్టం కూడా తనకు దక్కిందన్నారు. స్వామి వారి మాల సేవ, ఊయల సేవ అంటే తనకు ఎంతో ఇష్టమని వివరించారు. అప్పటి నుంచి తన జీవితంలో కూడా అనేక మార్పులు చోటు చేసుకున్నాయని గుర్తు చేసుకున్నారు. అనంతరం వేద పండితుల ఆశ్వీర్వచనం తీసుకున్నారు. కార్యక్రమంలో వేద పండితులు కందుకూరి శ్రీనివాస దీక్షితులు, కందుకూరి మురళి, మాగంట రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు: క్రోధ నామ సంవత్సర ఉగాది వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు మంగళవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తెలుగువారి తొలి పండుగ కావడంతో భక్తులు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మిట్టపాలెంలో ఉన్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో భక్తులు తెల్లవారుజాము నుంచే విశేష పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవారి విగ్రహాలను పట్టు వస్త్రాలు, పూలతో ప్రత్యేక అంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. ఆలయన పూజారి శేషాచార్యులు పంచాంగ శ్రవనం నిర్వహించి ఉగాది పచ్చడిని భక్తులకు పంపిణీ చేశారు.


గుడ్లూరులో ప్రత్యేక అలంకరణలో శ్రీరుక్మిణి సత్యబామ సమేత వేణుగోపాల స్వామి

హరిహర క్షేత్రంలో శిద్దా పూజలు

చీమకుర్తి: ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం చీమకుర్తిలోని హరిహరక్షేత్రంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న దేవతామూర్తులకు విశేష పూజలను నిర్వహించి నూతన వస్త్రాలను అందించారు. ఉగాది ప్రసాదాలను స్వీకరించారు.

నేడు అన్నా ఎన్నికల ప్రచారం

మార్కాపురం రూరల్: మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు బుధవారం సాయంత్రం 4 గంటలకు మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని ఆ పార్టీ నాయకుడు పోరెడ్డి చెంచిరెడ్డి తెలిపారు. రాజుపాలెం, పెద్దయాచవరం, మొద్దులపల్లి, మన్నెవారిపల్లి, నాయుడుపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి ప్రజలతో మమేకమవుతారని మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

మార్కాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మార్కాపురం మండలం కోమటికుంట వద్ద రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ ఆధ్వర్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. అనుమతి లేకుండా నగదు, బంగారం, ఇతర వస్తువులు తీసుకెళ్తూ పట్టుబడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ముగిసే వరకూ నిరంతరం వాహనాలపై నిఘా ఉంటుందన్నారు.

భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం

సంతనూతలపాడు (చీమకుర్తి): సంతనూతలపాడులో మంగళవారం కోదండ రామస్వామి వారి ఆలయంలో వేంచేసియున్న కోదండ రామ సీతా లక్ష్మణ సమేత విగ్రగాలకు ఘనంగా ఉగాది గ్రామోత్సవం నిర్వహించారు.